



పెద్దారికట్ల వద్ద అభిమానులకు సీఎం జగన్ అభివాదం



పూలు చల్లి స్వాగతం పలుకుతున్న చిన్నారులు, మహిళలు



అడిగో జగన్ మామ : ఆనందంలో చిన్నారులు



చల్లగా ఉండయ్యా : సీఎం జగన్‌ను ఆశీర్వదిస్తున్న ఓ అవ్వ



పొదిలి - దర్శి మార్గంలో అభిమానులు



సభా ప్రాంగణం వెలుపల అభిమాన కెరటం



పెదారికట్ల మార్గంలో..



మామను చూసిన క్షణం: జగన్‌కు చిన్నారి అభివాదం



అన్నను చూసిన ఆనందం: విజిల్ వేస్తున్న అభిమాని



పొదిలి వద్ద సీఎం వైఎస్ జగన్‌కు దిష్టి తీస్తున్న మహిళలు



పెదారికట్ల వద్ద బస్సు యాత్రకు ఘన స్వాగతం పలుకుతున్న అభిమానులు

అభిమాన ప్రభంజనం

మేమంతా సిద్ధం సభకు తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

సీఎం వైఎస్ జగన్‌కు అడుగడుగునా బ్రహ్మరథం

భారీ జనసందోహంతో కిక్కిరిసిన రహదారులు



పొదిలి- దర్శి మార్గంలో జేజేలు పలుకుతున్న అభిమానులు

కొనకనమిట్ల/పొదిలి/తర్లుపాడు/దర్శి:

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర, భారీ బహిరంగ సభకు వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు పోటెత్తారు. బస్సు యాత్ర పెద్దారికట్ల వద్ద మార్కాపురం నియోజకవర్గంలోకి ప్రవేశించినప్పటి నుంచి సభా ప్రాంగణం వరకు అడుగడుగునా తమ అభిమాన నేతకు జనం ఘన స్వాగతం పలికారు. 46 డిగ్రీల ఎండలోనూ సీఎం వైఎస్ జగన్‌ను చూసేందుకు, కరచాలనం చేసేందుకు అభిమానులు పెదారికట్ల, చినారికట్ల, జంక్షన్, సిద్ధవరం, మూగచింతల, కొనకనమిట్ల, నాగరాజుకుంట, సలకనూతల, మాదిరెడ్డిపాలెం బస్టాండ్ సెంటర్‌లో పెద్ద ఎత్తున వేచి ఉన్నారు. సభా ప్రాంగణం పరిసరాలు 'జై జగన్, మేమంతా సిద్ధం' నినాదాలతో మారుమోగాయి.

సీఎం వైఎస్ జగన్‌కు స్వాగతం పలికిన నాయకులు

మార్కాపురం నియోజకవర్గం పరిధిలోకి ప్రవేశించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పెదారికట్ల వద్ద వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్‌మీర్జా షంషేర్‌అలీబేగ్, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పొల్యూషన్ బోర్డు సభ్యుడు వెన్నా హనుమారెడ్డి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ మేడా బద్రీనాథ్, బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పీఎల్‌పీ యాదవ్, మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి, నారు బాపన్‌రెడ్డి, భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, వెన్నా ఇందిర, మురళీకృష్ణ యాదవ్, అక్కిదాసరి ఏడుకొండలు, పార్టీ మండలాధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, సత్యనారాయణ యాదవ్, మురారి వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి, హనీమూన్ శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్, కేవీ రమణారెడ్డి, వైవీ రావు, గొలమారి చెన్నారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ఏఎంసీ మాజీ ఛైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారి శ్రీనివాసరెడ్డి, స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ హిమబిందు, మున్సిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, కొనకనమిట్ల వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, సొసైటీ ఛైర్మన్లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, పార్టీ నేతలు సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, ఉడుముల గురవారెడ్డి, మాజీ ఎంపిపి ఉడుముల రామనారాయణరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, మంచికల కోటేశ్వరరావు, జిల్లా సేవాదళ్ సంయుక్త కార్యదర్శి మందలపు శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు గోనుగుంట్ల శ్రీనివాసులు, కంకణాల రమేష్ తదితరులు ఉన్నారు.

సీఎంను కలిసిన ఆవుల కృష్ణారెడ్డి

సీఎం వైఎస్ జగన్‌ను ఏపీఆర్ గ్రూపు సంస్థల అధినేత ఆవుల కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కృష్ణారెడ్డి తండ్రి, ఓబులక్కపల్లి సర్పంచ్ ఆవుల వెంకటసుబ్బారెడ్డి, సోదరులు చంద్రశేఖర్‌రెడ్డి, జయరామిరెడ్డి, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి కుమారుడు ప్రవీణ్‌రెడ్డి సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

భారీ గజమాలతో స్వాగతం

పార్టీ నాయకులు గంజి సుబ్బారావు ఆధ్వర్యంలో భారీ గజమాలతో సీఎం వైఎస్ జగన్‌కు స్వాగతం పలికారు. మేమంతా సిద్ధం సభ ముగిసిన అనంతరం అద్దరోడ్డు నుంచి దర్శి వెళ్లే సమయంలో మార్గమధ్యంలో పొదిలిలో పార్టీ నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయి రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కె.నరసింహారావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, డాక్టర్ యర్రం వెంకటేశ్వరరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

= దర్శి మండలం రాజంపల్లి ఎస్సీకాలనీ వద్ద పూలుచల్లుతూ సీఎం వైఎస్ జగన్‌కు ఘనస్వాగతం పలికారు. గడియార స్తంభం సెంటర్లో భవనాలు, టవర్లు, స్తంభాలపైకి ఎక్కి జగనన్నకు అభివాదం చేశారు.



జగన్‌ను చూసేందుకు మహిళల ఉత్సాహం



పొదిలి- దర్శి మార్గంలో గజమాలతో స్వాగతం



అభివాదం చేస్తున్న మహిళలు, రైతులు



దర్శి గడియార స్తంభం సెంటర్ వద్ద..



దర్శికి వస్తున్న జగన్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు



దర్శి గడియార స్తంభం సెంటర్ వద్ద మేమంతా సిద్ధం రోడ్ షోకు హాజరైన జనంలో ఓ భాగం, అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్



పెదారికట్ల వద్ద స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు కేపీ నాగార్జునరెడ్డి, అన్నా రాంబాబు



సీఎం వైఎస్ జగన్‌తో ఏపీఆర్ గ్రూప్స్ అధినేత కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



బాధితులకు నగదు అందిస్తున్న దాతలు

బేస్తవారిపేట: చెన్నుపల్లె అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన పూరిగుడిసెల యజమానులకు దాతలు అండగా నిలిచారు. ఆదివారం కొమరోలు మండలం చింతలపల్లె మాజీ సర్పంచ్ సారె జనార్దన్ నాయుడు, మిత్రులు రూ.40 వేల నగదును బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. బ్రహ్మానంద రెడ్డి, తిరుమలనాథ్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నేడు వేనూతల కాటమరాజు తిరునాళ్ల



(గుండంచర్ల) పెద్దారవీడు: మండలంలోని గుండంచర్ల పంచాయతీ పరిధిలో నల్లమల అడవిలో వెలసిన గంగా భవాని శ్రీ వేనూతల కాటమరాజు దేవాలయంలో సోమవారం (మంగళవారం ఉగాది) తిరునాళ్ల నిర్వహించనున్నారు. అర్చకులు కాటమరాజు స్వామి, గంగాభవానీ అమ్మవారికి అభిషేకం, అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు భారీగా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. నల్లమల అడవిలో నిర్మించుకున్న ఆశ్రమ ప్రాంతమే నేటి కాటమరాజు దేవాలయం. మార్కాపురం పట్టణంలో గరల్స్ హైస్కూల్ నుంచి, గిద్దలూరు డిపో నుంచి వయామాగుటూరు మీదుగా ప్రత్యేక బస్సులను ఆర్టీసీ అధికారులు కేటాయించారు.

వైఎస్సార్ సీపీలో భారీ చేరికలు



జేపీ చెరువులో టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేపీ

రాచర్ల: మండలంలోని జేపీ చెరువు గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. 50 కుటుంబాలు చేరడంతో పండగ వాతావరణం నెలకొంది. పి.ఏసోబు, ప్రసాద్, మెకానిక్ శ్రీను, ఆదాం, శోభన్‌బాబు, కె.రంగరాయకులు, లూర్దు, బాలస్వామిలకు వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆహ్వానించారు. గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి విజయానికి కృషి చేస్తామని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, ఆకవీడు మాజీ సర్పంచ్ సూర పాండురంగా రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు సూర స్వామిరంగా రెడ్డి, షేక్ మౌలాలి, సూర పాండురంగా రెడ్డి, దండు తంగెళ్ల, కామాలయ్య తదితరులు పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన దర్గా వాసులు



పార్టీలో చేరిన దర్గా వాసులు

కంభం: మండలంలోని దర్గా గ్రామంలో శనివారం టీడీపీలో చేరిన కొందరు నాయకులు తిరిగి ఆదివారం మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు. గాలిపిచ్చయ్య, నారు బోయిన కోటయ్య, దూదేకుల కాశయ్య, ఆవులయ్య, వల్లంపాడు వెంకటేశ్వర్లు, వెంకటయ్య, గురవయ్య, బాల చెన్నయ్య, ఖాదర్‌వలి, కప్పల సుబ్బయ్య, గజ్జల చిన్న కాశయ్య, తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, కిష్టయ్య, ఔరంగబాదు మాజీ సర్పంచ్ సబ్బసాని సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి యాదవుల మద్దతు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీకి నియోజకవర్గంలోని యాదవుల మద్దతు ఉంటుందని యాదవ సంఘం నాయకులు ఆదివారం గిద్దలూరు సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డిని కలిసి శాలువా కప్పి సత్కరించారు. కాటంరాజు తిరునాళ్ల మహోత్సవానికి రావాల్సిందిగా నాగార్జున రెడ్డిని వారు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యాదవుల అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని యాదవుల ఆదరణ అభిమానాలు తమ పార్టీ పై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. పార్టీ కండువాలు కప్పి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదపడాలని కోరారు. గురుప్రసాద్ యాదవ్, కాశయ్య యాదవ్, బేళ్ల వెంకట రామయ్య యాదవ్, బండిగోపాల్ యాదవ్, సర్నెబోయిన అల్లూరయ్య యాదవ్, పందనబోయిన గంగయ్య యాదవ్, పాశం రవి పాల్గొన్నారు.

391 మద్యం బాటిళ్లు పట్టివేత

బేస్తవారిపేట: మండలంలోని కొత్తపేట సమీపంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను ఆదివారం బేస్తవారిపేట పోలీసులు పట్టుకున్నారు. పీవీ పురంకు చెందిన ఒకరు ఆటోలో 391 క్వార్టర్ బాటిళ్లు, 48 బీరు బాటిళ్లు తీసుకెళ్తుండగా, పోలీసులు తనిఖీ చేసి స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు, ఇతర ప్రలోభ వస్తువుల సరఫరాకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా తనిఖీలు చేస్తున్నట్లు కంభం సీఐ రామకోటయ్య తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ జయరావు, పోలీసులు పాల్గొన్నారు.